# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కర్నూలు పట్టణ స్థాయి వక్తృత్వ పోటీలు – 2024

తెలుగు అధ్యయనశాఖ - క్లస్టర్ యూనివర్సిటీ, కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల
మరియు సవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (సరసం), కర్నూలు

శ్రీమతి డాక్టర్ జయలక్ష్మీనాయుడు, అనస్థటిస్ట్ దీపక్ తేజ్ హాస్పిటల్ గారి ఆర్థిక సౌజన్యంతో

నిర్వహిస్తున్న వక్తృత్వ పోటీలు

డిగ్రీస్థాయి : అంశం : "మహనీయుల జీవితం - మనకు అనుసరణీయం"
(దేశ స్వాతంత్ర్య పోరాటయోధులు / దేశభక్తులు / సంఘసంస్కర్తలు, స్త్రీలు, పురుషులు)
**బహుమతులు :** ప్రథమ – 2000/–, ద్వితీయ – 1500/–, తృతీయ – 1000/– రూ.లు
ప్రోత్సాహక బహుమతులు – ఇద్దరికి ఇవ్వబడును.

ఇంటర్మీడియట్ స్థాయి : అంశం : "వాడుకలో, బోధనలో, పాలనలో - మన తెలుగు"
**బహుమతులు :** ప్రథమ – 1500/–, ద్వితీయ – 1000/–, తృతీయ – 750/– రూ.లు
ప్రోత్సాహక బహుమతులు – ఇద్దరికి ఇవ్వబడును.

**గమనిక:** 1. ప్రతి ప్రభుత్వ ప్రయివేట్ కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలెను

2. ప్రతి విద్యార్థి పైన తెల్పినట్లు ఏదైనా ఒక అంశాన్ని తీసుకోవాలి.
3. ఇంటర్మీడియట్‌లో ముగ్గురు, డిగ్రీ స్థాయిలో ముగ్గురు పాల్గొనవచ్చును.
   సదరు కళాశాల విద్యార్థిగా ధృవపత్రము తీసికొని రావలసి ఉంటుంది.
4. ప్రతి విద్యార్థికి 5 ని.లు సమయం ఇవ్వబడుతుంది.
5. అంశం (మీద) గురించి సూటిగా, స్పష్టంగా, సందర్భోచితమైన చక్కటి ఉదాహరణలనిస్తూ 5 ని.ల వ్యవధిలో ముగించవలసి ఉంటుంది.
6. చక్కటి భాష, వేషధారణ, సమయపాలనను పాటించవలెను.
7. వేదిక సిల్వర్‌జూబ్లీ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియం, కర్నూలు.
8. తేది : 15–02–2024, సమయం ఉదయం గం. 10.30 ని.లకు ప్రారంభమగును.
9. విజేతలను న్యాయనిర్ణేతలు ప్రకటించగలరు.
10. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, నగదు బహుమతి, మెమొంటోలు అందజేయబడతాయి.
11. విద్యార్థి తెలుగులోనే ఎంపిక చేసుకున్న అంశాన్ని గురించి మాట్లాడవలసి ఉంటుంది.
12. సందేహాలుంటే క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 94408 34017, 99667 53887

# ఒక చిన్న మనవి

గౌ. ప్రధానాచార్యులు ...ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ కళాశాలలు, కర్నూలు వారికి నమస్సులు

మాతృభాషా దినోత్సవ సందర్భంగా మన జాతి స్వేచ్ఛ కోసం, మన భాషాభివృద్ధి కోసం పరితపించిన, పాటుబడిన అమరవీరులను అలాగే సంఘసంస్కర్తలను, దేశభక్తులను స్మరించుకుంటూ తెలుగు అధ్యయనశాఖ - క్లస్టర్ యూనివర్సిటీ, కె.వి. అర్. ప్రభుత్వ మహిళా కళాశాల, నరసం (కర్నూలు) వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నది.

"పూని ఏదైనాను ఒక మేల్; కూర్చి జనులకు చూపవోయ్" గురజాడ గారి భావనను నేటి యువతరానికి అందించవలసిన బాధ్యత, అవసరం ఎంతైనా ఉంది. మన జాతి వైతాళికులుగా పేరొందిన వివిధ రంగాల్లోని మహానుభావుల జీవిత చరిత్రలను తెలుసుకోవటం, వారు అనుసరించిన మార్గం వైపు అడుగులు వేయటం మనందరి బాధ్యత. ముఖ్యంగా నేటి యువతీ యువకుల కర్తవ్యం కూడా, అలాగే మాతృభాషా పరిరక్షణ కూడా నేటి అత్యవసర కర్తవ్యంగా భావిస్తున్నాము. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులందరిలో అవగాహన కల్పించుటకై జాగృతం చేయడానికై ఈ పోటీలు నిర్వహించతలపెట్టాం. మీరందరూ సహకరిస్తారని; కొంత శ్రమ తీసుకొని విద్యార్థులను పోటీలకు పంపగలరని ప్రార్థన.

డా॥ వి. ప్రమీల
తెలుగుశాఖ అధ్యక్షులు
కె.వి. అర్. ప్రభుత్వ కళాశాల
కర్నూలు

శ్రీ కా.వెం సుబ్బలక్ష్మమ్మ
నరసం జిల్లా అధ్యక్షురాలు
కర్నూలు

డా॥ డి. పార్వతీదేవి
తెలుగు ఉపన్యాసకురాలు
నరసం జిల్లా ప్రధాన కార్యదర్శి
కర్నూలు

B. Venkat... 5/2/2 for
డా॥ వి.వి. సుబ్రహ్మణ్య కుమార్
ప్రిన్సిపాల్ i/c
కె.వి. అర్. ప్రభుత్వ కళాశాల,
కర్నూలు

## అంతర్జాతీయ మాతృ బాషా దినోత్సవం - వక్తృత్వ పోటీ- 2023 -2024

ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు అధ్యయనశాఖ – క్లస్టర్ యూనివర్సిటీ, కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల మరియు నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం),కర్నూలు వారు "మహనీయుల జీవితం - మనకు అనుసరణీయం" అనే అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులు తెలుగుఅధ్యాపకుల పర్యవేక్షణలో వక్తృత్వ పోటీలలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు వక్తృత్వ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో మా కళాశాల విద్యార్థి బి.రమేష్ I B.Sc Stats ద్వితీయ స్థానములో నిలిచి 1500/- నగదు మరియు ప్రశంస పత్రం బహుమతిగా పొందాడు. మా కళాశాల ప్రిన్సిపాల్ మేడమ్ గారు మరియు తెలుగుశాఖ అధ్యాపకులు ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులను, ద్వితీయ స్థానములో నిలిచిన విద్యార్థిని అభినందించారు.

## కార్యక్రమమువల్లప్రయోజనాలు:

1. మహనీయుల త్యాగాలను గురించి తెలుసుకున్నారు.
2. దేశభక్తి, సంఘసంస్కరణ భావాలను పెంపొందించుకున్నారు.
3. వేదికపై నిర్భయంగా మాట్లాడటం అలవాటు చేసుకుంటారు.
4. భావ వ్యక్తీకరణ సామర్థ్యము మెరుగు పడుతుంది.

# వక్తృత్వపోటీలో పాల్గొన్న విద్యార్థులు

1. బి.రమేష్ - I B.Sc Stats
2. జి.అంజనా శ్రావణి - I Biotech
3. ఎ.జనార్ధన్ - I B.Sc Maths

# మాతృభాషాదినోత్సవపోటీలచిత్రాలు




KURNOOL
GPS Map Camera
Google
Kurnool, Andhra Pradesh, India
Near Silver Jubilee Govt. Degree College Campus, R22Q+PVC, B Camp, Kurnool, Andhra Pradesh 518002, India
Lat 15.801754°
Long 78.039661°
15/02/24 10:54 AM GMT +05:30


KURNOOL
GPS Map Camera
Google
Kurnool, Andhra Pradesh, India
Near Silver Jubilee Govt. Degree College Campus, R22Q+PVC, B Camp, Kurnool, Andhra Pradesh 518002, India
Lat 15.801596°
Long 78.039554°
15/02/24 11:19 AM GMT +05:30


KURNOOL
GPS Map Camera
Google
Kurnool, Andhra Pradesh, India
Near Silver Jubilee Govt. Degree College Campus, R22Q+PVC, B Camp, Kurnool, Andhra Pradesh 518002, India
Lat 15.801558°
Long 78.039566°
15/02/24 11:06 AM GMT +05:30